# పేకాట శిబిరంపై మెరుపు దాడి

**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 13**

వేటపాలెం మండల పరిధిలో విఙ్ఞేశ్వర కాలనీలో సోమవారం పేకాట ఆడుతున్నారని సమాచారంతో ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 16, 100 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పుట్టావారిపాలెంలో ఘనంగా సంక్రాతి సంబరాలు







**పెన్ పవర్, జనవరి 13,అద్దంకి**

నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం పుట్టావారి పాలెం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం భోగి రోజున గ్రామ సర్పంచ్ సన్నేబోయిన గురుయాదవ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి పండుగలో భాగంగా మహిళలకు,చిన్నారులకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, కబడ్డీ, లెమన్ స్పూన్, థగ్ అఫ్ వార్ ఆటలు నిర్వహించారు. ఆటలలో గెలు పొందిన వారికి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు, పుట్ట వారి పాలెం గ్రామ సర్పంచ్ సన్నె బోయిన గురు యాదవ్ బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందికి యూనిఫామ్ అందజేసిన ఎస్సై

**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 13:**

సంక్రాంతి పండుగ సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్లోని సిబ్బందికి ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు సోమవారం యూనిఫామ్ అందజేశారు. సంక్రాంతి సందర్భంగా అందరు సుఖ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.












# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి







**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 13**

వేటపాలెం మండలం కటారిపాలెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి పొన్నపూడి మనోహర్ జోష్(17) మృతి చెందాడు.ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మనోహర్ మృత చెందాడు. పోలీసులు మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తలరించారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా సాగర హారతి





**చీరాల, జనవరి 13, పెన్ పవర్**

చీరాల వాడరేవు తీరంలోని, ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా, పౌర్ణమి శనివారం సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని, హిందూ చైతన్య వేదిక చీరాల నియోజకవర్గ ప్రముఖ్ డాక్టర్ తాడివలస దేవరాజు, బండారు జ్వాలా నరసింహం, అర్చక స్వాము లు, వేద పండితులు కారంచేటి నగేష్ కుమార్,విటా వెంకటేష్, చక్రవర్తి, కార్తీక్ శర్మల ఆధ్వర్యం లో,స్పటిక శివలింగానికి పంచా మృతాలతో అభిషేకం, మంత్ర పుష్పం, సామూహిక సాగర హా రతి కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హిందూ చైత న్య వేదిక రాష్ట్ర సంయోజక్ వెంగళ రావు పాల్గొని, స్పటిక శివలింగానికి పంచామృత అభిషేకం చేసి, సాగరానికి హారతి ఇచ్చారు. ఈ సంద ర్భంగా వెంగళ రావు మాట్లా డుతూ, హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో, చీరాలలో ఘనం గా సాగర హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారని, హిందూ బంధువులు ఐక్యతగా ఉండి, సనాతనధర్మాన్ని పాటించాల ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక నాయకులు నాగేశ్వర రావు, సుబ్రమణ్యం, పిక్కి నారాయ ణ, గురవయ్య, రామకృష్ణ, వాడరేవు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు కారంచేటి నగేష్ కుమార్, కార్తీక్ శర్మ, విటా వెం కటేష్, కోటి గోపియాదవ్, రఘు, అంబటి మారుతిరామ్, వేద శ్రీ, శ్రీనివాస్ వుల్లగంటి, డాక్టర్ శబరి గుప్త, లక్ష్మీ శ్రీనివా స్, భవాని, శ్రీ మహాలక్ష్మి మహి ళా భజన బృందం సభ్యులు, వాడరేవు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# చీరాల వాకర్స్ అసోసియేషన్, ఆధ్వర్యంలో భోగి పండుగ వేడుకలు, సామాజిక సేవా కార్యక్రమాలు



**చీరాల, జనవరి 13, పెన్ పవర్**

చీరాల ఎన్.ఆర్. అం డ్ పి.ఎం. హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హైస్కూల్ గ్రౌండ్ నందు, భోగి మంట వేసి, నిరంతరం కొనసా గిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా,అసోసియేషన్ సభ్య లు, చక్కా చెన్న నారాయణ పుట్టినరోజు సందర్భంగా, స భ్యులందరికి, అల్పాహారం ఏర్పాటు చేసి,పేరాల, వాసవి అమ్మ వారి గుడికి రూ. 8వేలు, శ్రీకృష్ణ గోశాల వారికి, గోవుల ఆహార నిమిత్తం రూ. 2వేలు, చీరాల, పేరాల దీన జన సేవా అన్నదాన సంఘం నకు, ఒక బస్తా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు పోలుదా సు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణ మూర్తి, కౌన్సిలర్ చీమకుర్తి బా లకృష్ణ, డి.వి. సురేష్, బదరి నాథ్, రమేష్, సుబ్బారావు, పూర్ణా, తిరుపతిరావు, వీరాం జనేయులు వాకర్స్ అసోసియే షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రముఖ సీనియర్ న్యాయవాది హేమంత్ కుమార్ ఆర్థిక సహ కారంతో రోటరీ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్లు అందజేత

## డిస్ట్రిక్ట్ గవర్నర్ చేతుల మీదుగా దత్తక్షేత్రం వారికి అందజేసిన రోటరీ

**చీరాల, జనవరి 13,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ సామాజిక భవనం నందు, రోటరీ క్లబ్ నకు అధికార పర్యటన నిమిత్తం వి చ్చేసిన, డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి చేతుల మీదుగా, బి.హేమంత్ కుమార్ ఆర్థిక సహకారంతో, శ్రీ దత్తాత్రే య స్వామి క్షేత్రంకు, 5 సీలింగ్ ఫ్యాన్స్ అందజేశారు. ఈ సంద ర్భంగా డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి మాట్లా డుతూ, చీరాల రోటరీ క్లబ్ 72 సంవత్సరాల నుండి, అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, భవిష్యత్తులో పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు అనేకం చేయాలని, ఆశాభావం వ్యక్తం చేశారు. అసిస్టెంట్ గవ ర్నర్ తేళ్ల రమేష్ చంద్ర కొత్తగా చేరే సభ్యుల చేత, ప్రమాణ స్వీకారం చేయించారు.కార్య క్రమంలో చందలూరి బాల వెం కటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, కరణం శ్రీనివాస బాబు, డి.వి. సురేష్, గుర్రం రాఘవరావు, వలివేటి మురళీకృష్ణ, డా.బా బూరావు, జి.వై.ప్రసాద్, యం. శ్రీనివాసరావు, రోటరీ,వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.




# గుడిమల్లం పరుశురామేశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 13**

సోమవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా (గుడి మల్లం త్రిమూర్తిక్షేత్రం)లో పరుశురామేశ్వర స్వామివారి కి విశేష పూజలు మహన్యస పూర్వక ఏకాదశి రుద్రా భిషేకం నిర్వహించారు. ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు నాయుడు, ఈవో రామచంద్ర రెడ్డిలు, అర్చక స్వాములు యోగేంద్ర, పవన్ కుమార్ శర్మ, వంశీకృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలలో
# విజేతలు వీరే



**లింగసముద్రం పెన్ పవర్ జనవరి 13**

లింగ సముద్రం పంచాయితీ లోని బలిజపాలెం గ్రామంలో సంక్రాంతి సంబరాలను పురష్కరించుకొని కీర్తిశేషులు అడపా పుల్లమ్మ అండ్ వెంకయ్యల జ్ఞాపకార్థం లింగసముద్రం మండల స్థాయి లో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి ని వేముల. పార్వతి, ద్వితీయ బహుమతిని మైల. రమాదేవి, తృతీయ బహుమతిని మాటూరి.రజిత, నాల్గవ బహుమతి ని వెన్నపూస. లక్ష్మీ రేఖ తదితరులు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో విజేతలకు సంక్రాంతి రోజున రాత్రి 8 గంటలకు బలిజ పాలెం గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద జరిగే కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు చేతుల మీదుగా అందించనున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ పలుకూరు. శ్రీలక్ష్మి, డాక్టర్ పలుకూరు. వరలక్ష్మి తదితరులు వ్యవహరించారు. ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ. 10,116, ద్వితీయ బహుమతి కింద రూ.7,116/-, తృతీయ బహుమతి కింద రూ. 5,116/-, చతుర్ధ బహుమతి కింద రూ. 5,116/- అందించనున్నట్లు పోటీల నిర్వాహకులు, బలిజపాలెం గ్రామం లోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ మాటూరు.శ్రీనివాసులు సోమవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు.

## ఘనంగా"నా మంచి మాట" శతకం ఆవిష్కరణ



**కందుకూరు పెన్ పవర్ జనవరి 13**

గణపతి వెంకట శేషగిరిరావు రచించిన నీతి శతకం "నా మంచి మాట " అనే పుస్తకాన్ని కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కందుకూరు శ్రీ జనార్ధన స్వామి టెంపుల్ పాత కళ్యాణ మండపంలో జరిగింది . ఈసభకు అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య అధ్యక్షత వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అంకమ్మరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉపయోగపడే నీతి పద్యాలను రాసి పుస్తక రూపంలో అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని, ఈపుస్తకాలు పిల్లలు అందరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వాలు కవులకు రచయితలకు, కళాకారులకు తగిన చేయూత నిచ్చి ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముందుగా జ్యోతి ప్రకాశనం తో ప్రారంభించిన సభలో రచయిత ఈపుస్తకాన్ని వారి తల్లిదండ్రులు లక్ష్మీ నరసింహం,విమలమ్మలకు అంకితమిచ్చారు.అనంతరం ఈ శతకాన్ని గూర్చి దండోరా దాస్ సమీక్ష చేశారు. ఈకార్యక్రమంలో, కళ్యాణి భారతి అధ్యక్షులు వి.వి.శేషయ్య, ఐ.వి.నాగరాజు, యం.మురళీమోహనరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఎ.వి.ఆర్.మూర్తి, జి.వెంకటస్వామి, బంది గోవిందయ్య, డి.అనురాధ, ఎ.వేణుగోపాలరావు,చక్కా కేశవరావు, ముప్పవరపు కిషోర్ ,శింగరాజు శ్రీనివాసరావు, యం.వరప్రసాదరావుతో పాటు మరికొంత మంది ఆత్మీయ అతిథులుగా పాల్గొని రచయితను అభినందించారు.

## అయినముక్కుల
# జట్టు విజయం

**పెద్దదోర్నాల పెన్ పవర్ జనవరి 13**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన క్రికెట్ పోటీలు యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జరుగుతున్న వైఎస్.ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో జరిగిన రెండో మ్యాచ్ లో యర్రగొండపాలెం మండలం గోల్లవిడిపి టీం పై 9 పరుగుల తేడాతో గెలిచిన దోర్నాల మండలం కి చెందిన ఐనముక్కల వై.ఎస్.ఆర్ టీం విజయం సాధించింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు గుమ్మా యుల్లేష్ యాదవ్. డి నాగేశ్వర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రావిక్రింది.రామారావు. కింది రామారావు. వి వెంకటేశ్వర రెడ్డి. సి హెచ్ వెంకటేశ్వర రెడ్డి వి. బ్రహ్మం. ఆర్ కాశి కార్యకర్తల్లో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## క్రీడాకారులు గెలుపు, ఓటములను
# సమానంగా స్వీకరించాలి
### బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



















**కందుకూరు పెన్ పవర్, జనవరి 13**

మండలంలోని పలుకూరు గ్రామంలో నార్నే బాలయ్య మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు, ఆలిండియా సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ను సోమవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ కంచర్ల శ్రీకాంత్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఓడిపోయిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొని శరీర దృఢత్వాన్ని పెంపొందించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో గతంలో ఉన్న స్పోర్ట్స్ రిజర్వేషన్ ను 2శాతం నుంచి 3శాతం పెంచడం జరిగిందని తెలియజేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో పలుకూరు గ్రామంలో మంచి మెజార్టీతో ఆదరించిన గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వచ్చే 5 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గ్రామీణ క్రీడాకారులు నైపుణ్యాన్ని పెంపొందించి వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టించగలమని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు శాసనమండలి విప్ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు.

గతంలో తాను మొట్టమొదట జడ్పిటిసి గా పోటీ చేసినప్పుడు తర్వాత జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలుకూరు గ్రామం తనను ఎంతగానో ఆదరించిందని, ఈ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.కందుకూరు నియోజకవర్గం లో బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి టోర్నమెంట్ లు మరిన్ని నిర్వహించి ఈ ప్రాంతానికి క్రీడా గుర్తింపు తీసుకురావాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ కంచర్ల శ్రీకాంత్ నిర్వాహకులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు కాసేపు బాల్ బ్యాట్మెంటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, ఉన్నం భాస్కరరావు పార్టీ నాయకులు యడపల్లి చంద్రయ్య, అన్ని గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరం

**లింగసముద్రం పెన్ పవర్, జనవరి 13**





పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసర మని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రం లోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుకొని వెళ్లినవారు అప్పుడు జరిగిన సంఘటనలను నెమర వేసుకుంటూ జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడానికి ఆత్మీయ సమ్మేళనం ఎంత దోహదపడుతుందని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 1,70,000 తో సైకిల్ స్టాండ్ ను నిర్మించడం అభినందనీయమని,పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావడం శుభసూచకం అని అన్నారు.ఇక్కడ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో వివిధ ఉద్యోగాలు చేస్తూ నేడు తిరిగి పాఠశాలకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాధవరావును, ఉపాధ్యాయులు కొండయ్యను పూర్వ విద్యార్థుల సత్కరించారు.అనంతరం ఆరు నుంచి పదవ తరగతి వరకు అప్పట్లో ఉన్న రూములలో విద్యార్థులుగా కూర్చుని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మేము చదువుకున్న పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణం చేసుకునే విధంగా మాకు అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు









అనకొండ జనవరి 13 పెన్ పవర్

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందాశ్రమంలో ఘనంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు ఉదయం 8 గంటల నుండి పంచామృత అభిషేకాలు సహస్రనామార్చనలు ఆశ్రమంలో వేంచేసియున్న దేవి దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు ఆశ్రమ ఉత్తర ద్వార పూజ 10 గంటల నుండి శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వాళ్లకు ప్రత్యేక అలంకారాలు ప్రత్యేక పూజలు చేసి అంగరంగ వైభవంగా కళ్యాణ ఉత్సవములునిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఉభయ దాతలు పెద్దనపాలెం గ్రామ వాస్తవ్యులు చిన్నబోయిన పాపయ్య సుజాత లక్ష్మి దండూరి చిన్న గురవయ్య కోటేశ్వరమ్మ దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు రేపు మకర సంక్రాంతి సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు, అదనపు చార్జీలు, భారాలను ఉపసంహరించాలి.సిపిఎం



మార్కాపురం పెన్ పవర్ జనవరి 13

మార్కాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, రాజ్యలక్ష్మి కాలనీ, మున్సిపల్ ఆఫీసు వద్ద భోగి మంటలలో విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ విద్యుత్తు చార్జీలను ప్రజలు పై మోయ లేనివిధంగా భారాన్ని ఉపసంహరించుకోవాలని, ట్రూ ఆఫ్, ఫిక్స్ ఎనర్జీ ,%ఓఆల్బుజు% వంటి అదనపు చార్జీలను రద్దు చేయాలని అన్నారు. విద్యుత్ సంస్థల నష్టాలకు ప్రభుత్వమే కారణమని భారాలను ప్రజలపై మోపడాన్ని వారు వ్యతిరేకించారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపడంలో వైసీపీ ప్రభుత్వానికి టిడిపికి తేడా లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అదనపు చార్జీలను, విద్యుత్ ఛార్జీలను పెంచమని చెప్పి మాట తప్పడాన్ని ఆయన విమర్శించారు.ప్రభుత్వమే నష్టాలను భరించాలని, విద్యుత్ చార్జీలు పెంచవద్దని, పెంచిన చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం వాడుకున్న విద్యుత్తుకు చార్జిలు కాకుండా 2021సం, నుంచి 2024 వ సంవత్సరం వరకు ప్రభుత్వ విధానాల ఫలితంగా వచ్చిననష్టాలను ప్రజల భరించాలని ప్రభుత్వం చెప్తుంది. వాటి ఫలితంగానే విద్యుత్తు చార్జీలు పెరగటం జరిగింది అన్నారు. వీటిని రద్దు చేయాలని లేకపోతే గత ప్రభుత్వాన్ని పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుంది అన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్లను విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి విధానంపై నోరు మెదపటం లేదని ఆయన అన్నారు. ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, పట్టణ కమిటీ సభ్యులు జవాజి రాజు ఎస్.కె నన్నేసా, షేక్ మహబూబ్ బాషా,పొదిలి మల్లికార్జున, షేక్ రెహనా, కరిముల్లా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధవీడు మండలంలో భక్తి శ్రద్దలతో భోగి పండుగ వేడుకలు






అర్ధవీడు, పెన్ పవర్.జనవరి 13.

ప్రకాశం జిల్లా, అర్ధవీడు మండలం, అర్ధవీడు గ్రామంలో కోడి కూతకు ముందే నిదురలేసి భోగి మంటలు ముంగిల్లలో మెరిసే వెలుగుల హారముగా భోగి మంటలు వేశారు. చలిని తరుముతూ వెచ్చని ఆశలు భోగి మంటలు. మన సంసృతి , సంప్రదాయాలను చాటే సంక్రాంతి పండుగలో భాగంగా తొలి రోజు భోగిని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువజామునే ప్రజలు నిద్రలేచి వైభవంగా భోగిమంటలను వేసి వెలుగులు నింపారు. భోగిమంటల్లో మన బాధలు, కష్టాలు, కన్నీళ్లు, ఈర్ష్య, స్వార్థం, అన్ని కాలిపోయి నూతన ఉత్సవముతో సంపూర్ణ ఆరోగ్యము, ప్రేమ, కరుణ, జాలి, దయతో ఉండాలని భోగి మంటలను తమ ఇండ్ల ముంగిట వేశారు. అజ్ఞాన చీకట్లను పారద్రోలి జ్ఞాన జ్యోతులు వెలిగించే భోగి మంటలు, ఉత్తరాయణ%ళి%కు స్వాగతం పలికే అగ్ని దేవుడికి ఆరాధన సూచనముగా భోగి మంటలు వేశారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసాయి. వీధుల్లో ఇండ్ల ముంగిట మహిళలు పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దారు. భోగభాగ్యాలతో భోగిని, సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని ఆకాంక్షించారు.. దేవాలయాలన్ని భక్తులతో కిట కిటలాడాయి . తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయాల్లో భగవంతుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేసిన సి.పి.ఐ.ఎం
















దొనకొండ జనవరి13 పెన్ పవర్

మండలంలో ఈరోజు సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను నిరసనగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దొనకొండ, వివిపురం,వబ్బాపురం ప్రాంతాలలో భోగి మంటలలో విద్యుత్ బిల్లులను దగ్ధం చేయటం జరిగింది. విద్యుత్ ఛార్జీలు పెంచమంటూనే సర్ చార్జీల పేరుతో వినియోగదారులపై విపరీతమైన బారాలను ఈ ప్రభుత్వ మోపుతున్నది. గత ప్రభుత్వం ప్రజల మీద విద్యుత్ ఛార్జీలు పెంచినప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీ బాదుడే బాదుడు పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మేటర్లకు వ్యతిరేకమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హామీలు విస్మరించిది. ట్రూ ఆఫ్ వంటి వివిధ రూపాలలో ప్రజల మీద విద్యుత్ భారాలు మోపుతున్నారు. ఈ చార్జీల పెంపుదల గత ప్రభుత్వ నిర్ణయాలే కారణం అనటం ప్రజల్ని మభ్యపెట్టి చర్యలు. గత ప్రభుత్వం అనుసరించిన తప్పులు సరిచేసి ప్రజలకు మేలు చేయాల్సిన ప్రభుత్వం వాటిని అమలు చేస్తూ కుంటి సాకులు చెప్పటము. ఎప్పుడో వాడుకున్న విద్యుత్తుకు ఇప్పుడు చార్జీలు చెల్లించడం అనే ఈ సంస్కరణల పద్ధతిని గత ప్రభుత్వాన్ని ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఆదానితో ఉన్నటువంటి విద్యుత్తు ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకొని ప్రజలపై విద్యుత్తు బారాలు పడకుండా చూడాలి. రైతుల పంపు సెట్లకు, వ్యాపార దుకాణాలకు, ప్రభుత్వ ఆఫీసులకు, ఇళ్లకు బిగించబోయే స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, సిఐటియు మండల అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, వి.వి పురం కార్యదర్శి కోలా కిరణ్ కుమార్, రాయన కోటేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎర్రగుంట్ల ప్రభాకర్, పురుషోత్తం కాశయ్య, ఆదయ్య, మేళం సుధాకర్, రాచపూడి దావీదు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సంక్రాంతి సంతోషాలు అందాలి

### టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు






ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 13

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ముందంజలో ఉందని,ప్రతిఇంట సుఃఖసంతోషాలు అందాలని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.సోమవారం పట్టణంలోని స్టేట్ బ్యాంక్ వీధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ముందుగా యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహలతో సంక్రాంతి పండుగ చేసుకోవాలని ఆయన తెలియజేశారు . అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందని,గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించిందని అన్నారు.గత ప్రభుత్వం సంక్షేమ పదకాల మాటున దోపిడి చేసిందని, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేసారని అన్నారు. అనంతరంముగ్గుల పోటీలు నిర్వహించి ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి స్మార్ట్ టీవీ ని శ్రీలక్ష్మి ఎరిక్షన్ బాబు బహుకరించారు. రెండవ బహుమతిగా కూలర్ ను జూపల్లి స్వాతికి సీఐ ప్రభాకర్ రావు బహుకరించారు. మూడవ బహుమతి మిక్సీ ను లావణ్యకి ఎస్సై చౌడయ్య బహుకరించారు. అనంతరం పోటీలో పాల్గొన్న పది మందికి కన్సోలేషన్ బహుమతులను గోళ్ళ వెంకట సుబ్బారావు అందించారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకి పార్టిసిపేషన్ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు మండల టీడీపీ కూటమి నాయకులు, నిర్వాహకులు, భారీగా ప్రజలు పాల్గొన్నారు.

## భోగి మంటలతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

కొమరోలు పెన్ పవర్ జనవరి 13

భోగిమంటల ఏర్పాటుతో సంక్రాంతి వేడుకలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు సాగే సంక్రాంతి వేడుకలు ప్రతి ఇంట కొత్త కాంతుల్ని తెచ్చిపెడుతున్నాయి .సోమవారం భోగి పర్వదినం ,మంగళవారం సంక్రాంతి పండుగ ,బుధవారం కనుమ పండుగ ను ఆనందోత్సవాలతో జరుపుకునేందుకు ప్రజలు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. సంక్రాంతి పర్వదిన వేడుకలలో పాల్గొని ఆనంద ఉత్సవంతో గడిపేందుకు వీలుగా దూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు బంధువులు స్వగ్రామాలకు చేరుకున్నారు .దీనితో గ్రామాలు సందడిగా మారి కొత్త కళ ను సంతరించుకున్నాయి. లోగిళ్ళు రంగురంగుల అందమైన ముగ్గులతో కళకళలాడుతున్నాయి. సోమవారం నిర్వహించిన భోగి పండుగ సందర్భంగా తెల్లవారుజాము నుంచి ప్రజలు తమ ఇళ్ళ ముందు భోగి మంటలను ఏర్పాటు చేసుకుని సంక్రాంతి పర్వదినానికి స్వాగతం పలికారు. భోగి మంటలతో వీధులన్నీ కళకళలాడాయి. భోగి పండుగ సందర్భంగా ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు .గ్రామీణ ప్రాంతాల్లో భోగి పండుగ వేడుకలు ఆ గ్రామాలను సందడిగా మార్చాయి. మంగళవారం నిర్వహించే సంక్రాంతి పండుగ దినాన్ని ప్రజలు పూజా కార్యక్రమాలతో నిర్వహిస్తారు. అయితే కనుమ పండుగ సందర్భంగా గ్రామాలలో కోలాటాలు, ఆటల పోటీలు ,నృత్య ప్రదర్శనలు గ్రామీణ సాంప్రదాయ ఆటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని ప్రజలు చిన్నా పెద్ద బేధం లేకుండా అందరూ సామస్కృతిక కార్యక్రమాలలో లీనమైపోతారు. మండలంలోని కొమరోలు, అల్లినగరం, రెడ్డి చర్ల ,రాజుపాలెం, నల్లగుంట్ల, చింతలపల్లి తదితర గ్రామాలలో బుధవారం కనుమ పండుగ సందర్భంగా సాయంత్రం పారువేటను నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆ సందర్భంగా యువకులకు పరుగు పందెం పోటీలు నిర్వహిస్తారు. గెలుపొందిన వారిని అభినందిస్తారు. గతంలో అల్లినగరం గ్రామంలో కనుమ పండుగ సందర్భంగా పారువేట వేట నిర్వహిస్తారు. ఆ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రజలందరూ సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా గ్రామవెలుపలికి తరలించి అక్కడ పారువేట నిర్వహిస్తారు .అడవి నుంచి తెచ్చిన కుందేలును వదిలి కుక్కలకు పోటీలు పెడతారు. కుందేలు పట్టిన కుక్కను, కుక్క యజమానిని అభినందిస్తారు. ఇక యువకులకు పరుగు పందెం నిర్వహించి, దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంచిన గొర్రెను తాకిన వారిని విజేతగా ప్రకటించి అతనిని అభినందిస్తూ అతనికి బహుమానంగా గొర్రె మాంసాన్ని అందిస్తారు .అయితే గత నాలుగేళ్లుగా ఆ గ్రామంలో రాజకీయాల కారణంగా పారువేట కార్యక్రమాలు నిలిచిపోయాయి .ఈ ఏడాది తమ గ్రామంలో పారువేట



కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేసేందుకు తమకు అనుమతి ఇవ్వవలసిందిగా ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు కోర్టును ఆశ్రయించి ,తమకు అనుకూలంగా తీర్పును పొందారు. అయితే కోర్టు తీర్పును గౌరవిస్తూ పోలీసులు ఆ గ్రామంలో పారువేట నిర్వహించేందుకు ఎంతవరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది .మండలమంతా ప్రజలు పారువేట కార్యక్రమాలు ఘనంగా జరుపుకుంటూ ఉండగా ,తమ గ్రామంలో పారువేట కార్యక్రమాలు నిలిచిపోవడంతో ఆ గ్రామ ప్రజలు గత నాలుగేళ్లుగా తీవ్ర నిరాశకు గురవుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాదైనా తమ గ్రామంలో కనుమ పండుగ సందర్భంగా వారు పేట కార్యక్రమాలు జరిగిన అంటూ ఆ గ్రామస్తులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో భోగి పండుగ

గిద్దలూరు పెన్ పవర్ జనవరి 13

మన సంసృతి ,సంప్రదాయాలను చాటే సంక్రాంతి పండుగలో భాగంగా తొలిరోజు భోగిని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు , వేకువజామునే ప్రజలు నిద్రలేచి వైభవంగా భోజమంతలను వేసి వెలుగులు నింపారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసాయి. వీధుల్లో ఇండ్లముంగిట మహిళలు పోటీపడి రంగవల్లులు తీర్చిదిద్దారు. దేవాలయాలన్ని భక్తులతో కిట కిటలాడాయి . తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయాల్లో భగవంతుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




మార్కాపురం పెన్ పవర్ జనవరి 12

మార్కాపురం ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రయ్య జిల్లా కార్యదర్శి ఈ హనుమంతరావు మార్కాపురం మండల అధ్యక్షుడు టివి రమణ పెద్దారవీరు మండల శాఖ అధ్యక్షుడు పగడాల మల్లికార్జునరావు ప్రధాన కార్యదర్శి రంగా ద్విపక్ తర్లుపాడు మండలం ఎస్టియు బాధ్యులు రాజా రమేష్ బాబు రంగస్వామి రెడ్డి ఉపాధ్యాయులు నల్లబోతుల శ్రీనివాసులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో విశేష పూజలు





మార్కాపురం పెన్ పవర్ జనవరి 13

మార్కాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో మార్గశిర బహుళ పాడ్యమి శివముక్కోటి పురస్కరించుకొని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలములోనే ఉదయం 3 గం?లకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము. తదుపరి 5 గం?లకు స్వామివారు నంది వాహనముపై ఉత్తర ద్వారమున భక్తులకు దర్శననిచ్చారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. దర్శనార్థం విచ్చేసిన భక్తులకు విశేషంగా “శంఖతీర్థం” ను అర్చకులు అందచేశారు.

అనంతరం విశేషంగా స్వామి వారికి అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారు నగరోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ప్రధాన అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ, అర్చకులు వరుణ్ తేజ్ శర్మ , సిబ్బంది కలవలపల్లి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సైదా సంక్రాంతి శుభాకాంక్షలు



**పొదిలి, పెన్ పవర్ జనవరి 13**

జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కోరారు ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని సైదా చెప్పారు సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నింపాలని, ఆ దేవదేవుని కృప వల్ల సిరిసంపదలు భోగభాగ్యాలతో, రైతుల ఇంట ధాన్యపు రాశులతో, పశుసంపద తో , ఆయురారోగ్యాలతో జీవించాలని సైదా ఆకాంక్షించారు.

## పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలి

**– శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 13**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలని కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిని అభినందించి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పంపించిన పార్టీ ఫ్లాగ్స్ ను అందజేశారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసినందుకు, కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం వీరి ప్రతిభను గుర్తించి ప్రోత్సాహకరంగా ప్రతిష్టాత్మకమైన పార్టీ స్టాండ్ జెండాను పంపించారు. శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతులమీదుగా వారికి ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర నాయకులు షేక్ జంషీర్ అహ్మద్, ఐటీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన భోగి వేడుకలు



**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 13**

కొనకనమిట్ల మండలంలో భోగి పండుగ వేడుకలు తెల్లవారుజాము నుంచే ప్రారంభమయ్యాయి.భోగి పండుగ వేడుకలు గ్రామ గ్రామాన వేడుకగా జరుపుకున్నారు.తెల్లవారుజామునే లేచి పిల్లలు,పెద్దలు భోగి మంటలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఉదయాన్నే ఇళ్ళ ముందు రంగవల్లులు తీర్చిదిద్దారు.మహిళలు ఇళ్ళ వద్ద వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భోగి మంటల అనంతరం తల స్నానం చేసి దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు.

# యువకుల క్రీడలపై రాజకీయాలు రుద్దవద్దు

### క్రీడలను ప్రోత్సహించేందుకే మా ప్రయత్నం క్రీడలలపై రాద్ధంతాం దేనికి

### అభివృద్ధి సంక్షేమమే మా అజెండా ,మా మంచిని ఎవరు ఆపలేరు

### క్రీడాకారులు వెలుగులోకి రావాలి వారికోసం వైయస్సార్ సిపి వెనుకాడదు

### క్రికెట్ టోర్నమెంటును అట్టహాసంగా ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్









**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 13**

వెనుకపడిన పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలో యువకులను క్రీడలలో ప్రోత్సహించేందుకు సంక్రాంతి పండుగ సందర్భంగా వైయస్సార్ సిపి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ పై ,రాజకీయాలు రుద్దవద్దని, యువకుల క్రీడాశక్తిపై బురద చల్లవద్దని రాష్ట్రఅధికారప్రతినిధి స్దానిక ఎమ్మెల్యే తాటిపర్తిచంద్రశేఖర్ అన్నారు.సోమవారం స్దానిక గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్దాయి క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు.టోర్నమెంటులో పాల్గోన్న క్రీడాకారులతో కరచాలనం చేసి ఆయన క్రికెట్ ఆడి క్రీడాకారులకు ఉత్తెజంతో స్ఫూర్తినింపారు.అనంతరం ఆయన మాట్లాడుతు పార్టీలకు సంభంధం లేకుండా క్రీడాకారులకు అన్నిసధుపాయాలు కల్పిస్తూ ప్రతిభను వెలికితీసే ప్రయత్నం తమపార్టి తరుపున చేపట్టడం జరిగిందని అన్నారు.తాను యర్రగొండపాలెం నియోజకవర్గంలో అడుగుపెట్టి ఈరోజుకు ఏడాది దాటిందని నియోజకవర్గంలో మనసున్న మారాజులు తనను వారి కుటుంభ సభ్యుడిగా ఆదరించి ప్రేమానురాగాలు పంచారని, ఆ రుణం తీర్చుకునేందుకు నావంతుగా కృషిచేస్తానని అన్నారు. అధికారం ఉన్న లేకున్న యర్రగోండపాలెం వైసిపి కార్యకర్తలు కాలర్ ఎగరేసి తిరిగేలా చేయాలనేదే తన ఆశయం అని అన్నారు. భవిష్యత్ పై ఆశలు పెంచుకున్న స్వచ్ఛమైన మనసున్న యువకులకు ప్రోత్సాహం అందించే తోలి ప్రయత్నమే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అని అన్నారు.అమ్మ పెట్టదు అడుక్కోతిననీయదు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నా కుట్రరాజకీయాలు చేస్తున్న వారు,క్రికెట్ టోర్నమెంట్ జరగకుండా అడ్డుకున్నారని,క్రీడాకారులు ఆడకుండా గ్రౌండును లేకుండా చేసారన్నారు.క్రీడాకారులపై కూడా రాజకీయ కుట్ర రచన చేయడం సిగ్గుచేటని ,యువతను ఎన్నికల వేళ యువకులను పార్టి ప్రచారాలకు వాడుకుని వారిని ఓటర్లుగా భావించేవారికి బుద్ధిచెప్పాలన్నారు.క్రికెట్ టోర్నమెంటులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికీ తనకున్న రాష్ట్ర పరిచయాలతో ఏపి యల్ టోర్నిలో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.పట్టణంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంటుకు అధిక సంఖ్యలో టీంలు పాల్గోనడం వల్ల మరో గ్రౌండును క్రీడాకారులకోసం సిద్దం చేసామని యువతరం క్రీడాసక్తి కోసం తమ పార్టి వెనుకాడదని తెలిపారు.టోర్నమెంటులో పాల్గోన్న క్రీడాకారులకు ఉచితంగా యూనిఫాంలను అందించడమే కాకుండా అన్ని సదుపాయాలను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కల్పించారు. క్రిడాకారుడిగా మారిన ఎమ్మెల్యే స్దానిక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న గురుకుల పాఠశాల మైధానంలో రాజకీయ నాయకుడిగా కాకుండా ఓ క్రిడాకారుడిగా హల్ చల్ చేసారు.వివిధ మండలాలనుండి వచ్చిన క్రీడాకారులతో కలియతిరుగుతు,మైధానంలో సందడి చేసారు.క్రికెట్ క్రీడాకారులలో ఉత్తేజం నింపేందుకు బ్యాటింగ్ చేసి సిక్సర్ తో అలరించారు.బౌలింగ్ చేసి స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి నాయకులు నియోజకవర్గంలోని మండలపార్టి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

### హనుమంతరాయుని పల్లెలో వెలసిన తమ ఇంటి ఇలవేల్పు అభయ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన అశోక్ రెడ్డి

### వేద పండితులు హరి కుమారస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు

### సంక్రాంతి పర్వదినం ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించిన అశోక రెడ్డి





**కొమరోలు పెన్ పవర్ జనవరి 13**

మకర సంక్రాంతి ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని గిద్దలూరు శాసనసభ్యులు అశోక రెడ్డి ఆకాంక్షించారు .సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరోలు మండలం హనుమంతురాయుని పల్లెలో గల అభయ వీరాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం భోగి పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల అశోక్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని పూజలు చేశారు .అభయ వీరాంజనేయ స్వామి ని అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులు తమ ఇలవేల్పుగా వంశపారంపర్యంగా ఆరాధిస్తున్నారు. పండుగల సందర్భంగా, శుభకార్యాల సందర్భంగా ముత్తుముల కుటుంబ సభ్యులు హనుమంతరాయుని పల్లెలో వెలసిన అభయ వీరాంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. అందులో భాగంగా మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా హనుమంతురాయుని పల్లెలోని అభయ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా వేద పండితులు హరి కుమార శర్మ మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి ముత్తుముల అశోక్ రెడ్డిని ఆశీర్వదించారు .ఆ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలందరూ మకర సంక్రాంతి పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, పండుగ జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో కళకళలాడాలని భగవంతుని ప్రార్ధించినట్లుగా అశోక్ రెడ్డి తెలిపారు .ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల పెన్షన్ల సంఘం అధ్యక్షులు , అభయ వీరాంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు కూరాకు మూర్తయ్య తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంక్రాంతి, కనుమ, మండల ప్రజలకు శుభాకాంక్షలు

**తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి**



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 13**

పెద్ద దోర్నాల మండల ప్రజలుకు సంక్రాంతి. కనుమ. పండుగను మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయాధారి తమైన దక్షిణాయనంలో పంటల కొరకు ప్రజలు చేసిన శ్రమ పూర్తయి వారు సుఖ సంతోషాలతో గడిపే ఉత్తరాయణ కాలంలో సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేసించే సుభ ముహూర్తమే సంక్రాంతి పండుగ రోజు. మన తెలుగు వారి సంస్కృతీ సాంప్రదాయాలకు శాంతిమార్గానికి అద్దం పట్టే పండుగలన్నిటిలో పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.